# సంఖ్యా కాండము 18వ అధ్యాయము

## యాజకుల లేవీయులవిధులు

1 యెహోవా అహరోనుతో ఇట్లనెను – నీవును నీ కుమారులును నీ తండ్రి కుటుంబమును పరిశుద్ధస్థలపు సేవలోని దోషములకు
ఉత్తరవాదులు; నీవును నీ కుమారులును మీ యాజకత్వపు దోషములకు ఉత్తరవాదులు 2 మరియు నీ తండ్రి గోత్రమును, అనగా లేవీ
గోత్రీకులైన నీ సహోదరులను నీవు దగ్గరకు తీసికొని రావలెను; వారు నీతో కలిసి నీకు పరిచర్య చేయుదురు. అయితే నీవును నీ
కుమారులును సాక్ష్యపు గుడారము ఎదుట సేవచేయవలెను 3 వారు నిన్నును గుడారమంతటిని కాపాడుచుండవలెను. అయితే వారును
మీరును చావకుండునట్లు వారు పరిశుద్ధస్థలముయొక్క ఉపకరణములయొద్దకైనను బలిపీఠము నొద్దకైనను సమీపింపవలదు. 4 వారు
నీతో కలిసి ప్రత్యక్షపు గుడారములోని సమస్త సేవవిషయములో దాని కాపాడవలెను. 5 అన్యుడు మీయొద్దకు సమీపింపకూడదు; ఇక
మీదట మీరు పరిశుద్ధస్థలమును బలిపీఠమును కాపాడవలెను; అప్పుడు ఇశ్రాయేలీయుల మీదికి కోపము రాదు. 6 ఇదిగో ఇశ్రా
యేలీయుల మధ్యనుండి లేవీయులైన మీ సహోదరులను తీసికొనియున్నాను; ప్రత్యక్షపు గుడారముయొక్క సేవచేయుటకు వారు
యెహోవా వలన మీ కప్పగింపబడియున్నారు. 7 కాబట్టి నీవును నీ కుమారులును బలిపీఠపు పనులన్నిటి విషయములోను అడ్డతెర
లోపలి దాని విషయములోను యాజకత్వము జరుపుచు సేవచేయవలెను. దయచేతనే మీ యాజకత్వపు సేవ నేను మీకిచ్చియున్నాను;
అన్యుడు సమీపించిన యెడల మరణశిక్ష నొందును.

**Numbers 18** : ***The charge of the priests and Levites.*** 18:1 And the LORD said unto Aaron, Thou and thy sons and thy father's house with thee shall bear the iniquity of the sanctuary: and thou and thy sons with thee shall bear the iniquity of your priesthood. 18:2 And thy brethren also of the tribe of Levi, the tribe of thy father, bring thou with thee, that they may be joined unto thee, and minister unto thee: but thou and thy sons with thee *shall minister* before the tabernacle of witness. 18:3 And they shall keep thy charge, and the charge of all the tabernacle: only they shall not come nigh the vessels of the sanctuary and the altar, that neither they, nor ye also, die. 18:4 And they shall be joined unto thee, and keep the charge of the tabernacle of the congregation, for all the service of the tabernacle: and a stranger shall not come nigh unto you. 18:5 And ye shall keep the charge of the sanctuary, and the charge of the altar: that there be no wrath any more upon the children of Israel. 18:6 And I, behold, I have taken your brethren the Levites from among the children of Israel: to you *they are* given *as* a gift for the LORD, to do the service of the tabernacle of the congregation. 18:7 Therefore thou and thy sons with thee shall keep your priest's office for every thing of the altar, and within the vail; and ye shall serve: I have given your priest's office *unto you as* a service of gift: and the stranger that cometh nigh shall be put to death.

## యాజకుల లేవీయులకొరకు అర్పణలు

8 మరియు యెహోవా అహరోనుతో ఇట్లనెను – ఇదిగో ఇశ్రాయేలీయులు ప్రతిష్ఠించువాటన్నిటిలో నా ప్రతిష్ఠార్పణములను
కాపాడు పని నీకిచ్చియున్నాను; అభిషేకమునుబట్టి నిత్యమైన కట్టడవలన నీకును నీ కుమారులకును నేనిచ్చియున్నాను. 9 అగ్నిలో
దహింపబడిన అతి పరిశుద్ధమైన వాటిలో నీకు రావలసినవేవనగా, వారి నైవేద్యములన్నిటిలోను, వారి పాపపరిహారార్థ బలులన్నిటిలోను,
వారి అపరాధ పరిహారార్థ బలులన్నిటిలోను వారు నాకు తిరిగి చెల్లించు అర్పణములన్నియు నీకును నీ కుమారులకును అతి పరిశుద్ధ
మైనవగును, అతి పరిశుద్ధస్థలములో మీరు వాటిని తినవలెను. 10 ప్రతిమగవాడును దానిని తినవలెను; అది నీకు పరిశుద్ధముగా
ఉండును. 11 మరియు వారి దానములలో ప్రతిష్ఠింపబడినదియు, ఇశ్రాయేలీయులు అల్లాడించు అర్పణములన్నియు నీవగును. నీకును
నీ కుమారులకును నీ కుమార్తెలకును నిత్యమైన కట్టడవలన వాటినిచ్చితిని; నీ యింటిలోని పవిత్రులందరును వాటిని తినవచ్చును.
12 వారు యెహోవాకు అర్పించు వారి ప్రథమ ఫలములను, అనగా నూనెలో ప్రశస్తమైనదంతయు, ద్రాక్షారస ధాన్యములలో ప్రశస్తమైన
దంతయు నీకిచ్చితిని. 13 వారు తమ దేశపు పంటలన్నిటిలో యెహోవాకు తెచ్చు ప్రథమ ఫలములు నీవియగును; నీ యింటిలోని
పవిత్రులందరు వాటిని తినవచ్చును. 14 ఇశ్రాయేలీయులలో మీదు కట్టబడిన ప్రతివస్తువు నీదగును; మనుష్యులలోనిదేమి జంతువుల
లోనిదేమి, 15 వారు యెహోవాకు అర్పించు సమస్తప్రాణులలోని ప్రతి తొలిచూలు నీదగును. అయితే మనుష్యుని తొలిచూలిపిల్లను
వెలయిచ్చి విడిపింపవలెను. 16 అపవిత్ర జంతువుల తొలిచూలిపిల్లను వెలయిచ్చి విడిపింప వలెను. విడిపింపవలసిన వాటిని పుట్టిన
నెలనాటికి నీవు ఏర్పరచిన వెలచొప్పున, పరిశుద్ధమందిరముయొక్క తులపు పరిమాణమునుబట్టి అయిదు తులముల వెండియిచ్చి వాటిని
విడిపింపవలెను. తులము ఇరువది చిన్నములు. 17 అయితే ఆవుయొక్క తొలిచూలిని గొఱ్ఱెయొక్క తొలిచూలిని మేకయొక్క తొలిచూలిని
విడిపింపకూడదు; అవి ప్రతిష్ఠితమైనవి; వాటి రక్తమును నీవు బలిపీఠముమీద ప్రోక్షించి యెహోవాకు ఇంపైన సువాసన కలుగునట్లు
వాటి క్రొవ్వును దహింపవలెను గాని వాటిమాంసము నీదగును. 18 అల్లాడింపవడు బోరయు కుడిజబ్బయు నీదైనట్లు అదియు నీదగును.
19 ఇశ్రాయేలీయులు యెహోవాకు ప్రతిష్ఠించు పరిశుద్ధమైన ప్రతిష్ఠార్పము లన్నిటిని నేను నీకును నీ కుమారులకును నీ కుమార్తెలకును

నిత్యమైన కట్టడనుబట్టి యిచ్చితిని. అది నీకును నీతోపాటు నీ సంతతికిని యెహోవా సన్నిధిని నిత్యము స్థిరమైన నిబంధన. 20 మరియు
యెహోవా అహరోనుతో ఇట్లనెను – వారి దేశములో నీకు స్వాస్థ్యము కలుగదు; వారి మధ్యను నీకు పాలు ఉండదు; ఇశ్రాయేలీయుల
మధ్యను నీ పాలు నీ స్వాస్థ్యము నేనే. 21 ఇదిగో లేవీయులు చేయు సేవకు, అనగా ప్రత్యక్షపు గుడారముయొక్క సేవకు నేను ఇశ్రా
యేలీయుల యొక్క దశమ భాగములన్నిటిని వారికి స్వాస్థ్యముగా ఇచ్చితిని. 22 ఇశ్రాయేలీయులు పాపము తగిలి చావకుండునట్లు
వారు ఇకమీదట ప్రత్యక్షపు గుడారమునకు రాకూడదు. 23 అయితే లేవీయులు ప్రత్యక్షపు గుడారముయొక్క సేవచేసి, వారి సేవలోని
దోషములకు తామే ఉత్తరవాదులైయుందురు. ఇశ్రాయేలీయుల మధ్యను వారికి స్వాస్థ్యమేమియు ఉండదు. ఇది మీ తరతరములకు
నిత్యమైన కట్టడ. 24 అయితే ఇశ్రాయేలీయులు యెహోవాకు ప్రతిష్ఠార్పణముగా అర్పించు దశమభాగములను నేను లేవీయులకు
స్వాస్థ్యముగా ఇచ్చితిని. అందుచేతను వారు ఇశ్రాయేలీయుల మధ్యను స్వాస్థ్యము సంపాదింఎకూడదని వారితో చెప్పితిని. 25 మరియు
యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను 26 – నీవు లేవీయులతో ఇట్లనుము – నేను ఇశ్రాయేలీయుల చేత మీకు స్వాస్థ్యముగా
ఇప్పించిన దశమ భాగమును మీరు వారియొద్ద పుచ్చుకొనునప్పుడు మీరు దానిలో, అనగా ఆ దశమభాగములో దశమభాగమును
యెహోవాకు ప్రతిష్ఠార్పణముగా చెల్లిపంవలెను. 27 మీకు వచ్చు ప్రతిష్ఠార్పణము కళ్లపు పంటవలెను ద్రాక్షల తొట్టి ఫలమువలెను
ఎంచవలెను. 28 అట్లు మీరు ఇశ్రాయేలీయులయొద్ద పుచ్చుకొను మీ దశమభాగములన్నిటిలో నుండి మీరు ప్రతిష్ఠార్పణమును
యెహోవాకు ప్రతిష్ఠించు అర్పణమును యాజకుడైన అహరోనుకు ఇయ్యవలెను. 29 మీకియ్యబడు వాటన్నిటిలో ప్రశస్తమైన దానిలోనుండి
యెహోవాకు ప్రతిష్ఠించు ప్రతి అర్పణమును, అనగా దాని ప్రతిష్ఠితభాగమును దానిలోనుండి ప్రతిష్ఠింపవలెను. 30 మరియు నీవు వారితో
మీరు దానిలోనుండి ప్రశస్తభాగమును అర్పించిన తరువాత మిగిలినది కళ్ళపువచ్చుబడివలెను ద్రాక్షతొట్టి వచ్చుబడివలెను లేవీయులదని
యెంచవలెను. 31 మీరును మీ కుటుంబీకులును ఏ స్థలమందైనను దానిని తినవచ్చును; ఏలయనగా ప్రత్యక్షపు గుడారములో మీరు
చేయు సేవకు అది మీకు జీతము. 32 మీరు దానిలో నుండి ప్రశస్తభాగమును అర్పించిన తరువాత దానిని బట్టి పాపశిక్షను భరింప
కుందురు; మీరు చావకుండునట్లు ఇశ్రాయేలీయుల ప్రతిష్ఠితమైనవాటిని అపవిత్రపరచకూడదని చెప్పుము.

***The priests' portion.*** 18:8 And the LORD spake unto Aaron, Behold, I also have given thee the charge of mine heave
offerings of all the hallowed things of the children of Israel; unto thee have I given them by reason of the anointing, and to thy
sons, by an ordinance for ever. 18:9 This shall be thine of the most holy things, *reserved* from the fire: every oblation of theirs,
every meat offering of theirs, and every sin offering of theirs, and every trespass offering of theirs, which they shall render unto
me, *shall be* most holy for thee and for thy sons. 18:10 In the most holy *place* shalt thou eat it; every male shall eat it: it shall be
holy unto thee. 18:11 And this *is* thine; the heave offering of their gift, with all the wave offerings of the children of Israel: I have
given them unto thee, and to thy sons and to thy daughters with thee, by a statute for ever: every one that is clean in thy house
shall eat of it. 18:12 All the best of the oil, and all the best of the wine, and of the wheat, the firstfruits of them which they shall
offer unto the LORD, them have I given thee. 18:13 *And* whatsoever is first ripe in the land, which they shall bring unto the
LORD, shall be thine; every one that is clean in thine house shall eat *of* it. 18:14 Every thing devoted in Israel shall be thine.
18:15 Every thing that openeth the matrix in all flesh, which they bring unto the LORD, *whether it be* of men or beasts, shall be
thine: nevertheless the firstborn of man shalt thou surely redeem, and the firstling of unclean beasts shalt thou redeem. 18:16 And
those that are to be redeemed from a month old shalt thou redeem, according to thine estimation, for the money of five shekels,
after the shekel of the sanctuary, which *is* twenty gerahs. 18:17 But the firstling of a cow, or the firstling of a sheep, or the
firstling of a goat, thou shalt not redeem; they *are* holy: thou shalt sprinkle their blood upon the altar, and shalt burn their fat *for*
an offering made by fire, for a sweet savour unto the LORD. 18:18 And the flesh of them shall be thine, as the wave breast and as
the right shoulder are thine. 18:19 All the heave offerings of the holy things, which the children of Israel offer unto the LORD,
have I given thee, and thy sons and thy daughters with thee, by a statute for ever: it is a covenant of salt for ever before the
LORD unto thee and to thy seed with thee. 18:20 And the LORD spake unto Aaron, Thou shalt have no inheritance in their land,
neither shalt thou have any part among them: I *am* thy part and thine inheritance among the children of Israel. 18:21 And, behold,
I have given the children of Levi all the tenth in Israel for an inheritance, for their service which they serve, *even* the service of
the tabernacle of the congregation. 18:22 Neither must the children of Israel henceforth come nigh the tabernacle of the
congregation, lest they bear sin, and die. 18:23 But the Levites shall do the service of the tabernacle of the congregation, and they
shall bear their iniquity: *it shall be* a statute for ever throughout your generations, that among the children of Israel they have no
inheritance. 18:24 But the tithes of the children of Israel, which they offer *as* an heave offering unto the LORD, I have given to
the Levites to inherit: therefore I have said unto them, Among the children of Israel they shall have no inheritance. 18:25 And the
LORD spake unto Moses, saying, 18:26 Thus speak unto the Levites, and say unto them, When ye take of the children of Israel
the tithes which I have given you from them for your inheritance, then ye shall offer up an heave offering of it for the LORD,
*even* a tenth *part* of the tithe. 18:27 And *this* your heave offering shall be reckoned unto you, as though *it were* the corn of the
threshingfloor, and as the fulness of the winepress. 18:28 Thus ye also shall offer an heave offering unto the LORD of all your
tithes, which ye receive of the children of Israel; and ye shall give thereof the LORD'S heave offering to Aaron the priest. 18:29
Out of all your gifts ye shall offer every heave offering of the LORD, of all the best thereof, *even* the hallowed part thereof out of
it. 18:30 Therefore thou shalt say unto them, When ye have heaved the best thereof from it, then it shall be counted unto the
Levites as the increase of the threshingfloor, and as the increase of the winepress. 18:31 And ye shall eat it in every place, ye and
your households: for it *is* your reward for your service in the tabernacle of the congregation. 18:32 And ye shall bear no sin by

reason of it, when ye have heaved from it the best of it: neither shall ye pollute the holy things of the children of Israel, lest ye die.